BCINEET
OTT DISTRIBUTION RELEASE

# సినీ చిత్ర
THERE'S SOMETHING HERE FOR EVERYONE
Daily సినిమా e-News Paper

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >

సంపుటి : 01 | సంచిక : 141 | బుధవారం | 03-06-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938

## రవితేజతో ప్రత్యేక బంధం ఉంది

తెలుగు సినిమా పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న సీనియర్ హీరోయిన్లలో రీమా సేన్ ఒకరు. ఉదయ్ కిరణ్ హీరోగా, తేజ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం సినిమాతో ఈమె తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఈ సినిమా మంచి విజయం సాధించడంతో పాటు, రీమా సేన్ తన నటన, అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో ఆమెకు తెలుగులో మంచి గుర్తింపు లభించింది. ఆ తర్వాత అనేక సంవత్సరాల పాటు రీమా సేన్ విజయవంతంగా తన సినీ కెరీర్‌ను కొనసాగించింది. తెలుగు సినిమాలతో పాటు పలు తమిళ చిత్రాల్లో కూడా నటించి నటిగా మంచి పేరు సంపాదించుకుంది.

తాజాగా ఈ నటి ఓ ఇంటర్వ్యూలో పాల్గొని, మాస్ మహారాజా రవితేజతో ఉన్న స్నేహబంధం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రీమా సేన్ మాట్లాడుతూ.. రవితేజ గారితో నేను పలు చిత్రాల్లో నటించాను. ఆయన ఎంతో సరదాగా ఉంటారు. ఆయన సెట్‌లో ఉంటే చాలు, అక్కడ అందరూ నవ్వుతూ ఆనందంగా ఉంటారు. నా బెస్ట్ ఫ్రెండ్స్‌లో రవితేజ కూడా ఒకరు. కేవలం సినిమా షూటింగ్ సమయంలో మాత్రమే కాదు, వ్యక్తిగత విషయాల్లో కూడా ఆయన నాకు ఎన్నో సహాయాలు చేశారు. అందుకే ఆయనపై నాకు ఎప్పుడూ ప్రత్యేకమైన గౌరవం ఉంటుంది అని చెప్పుకొచ్చింది.



## శ్రీకాంత్ ఓదెల మాస్ బీభత్సం



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ సుకుమార్ వద్ద శిష్యుడిగా పనిచేసిన శ్రీకాంత్ ఓదెల, నాని హీరోగా తెరకెక్కిన దసరా సినిమాతో దర్శకుడిగా తన ప్రయాణాన్ని ప్రారంభించాడు. తొలి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న శ్రీకాంత్, ప్రస్తుతం నాని హీరోగా ది ప్యారడైజ్ అనే చిత్రాన్ని రూపొందిస్తున్నాడు. ఈ సినిమాను ఆగస్టు 21న విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. ఇదిలా ఉంటే ది ప్యారడైజ్ షూటింగ్ ప్రారంభానికి ముందే మెగాస్టార్ చిరంజీవితో కూడా శ్రీకాంత్ ఓ సినిమా కమిట్ అయిన విషయం తెలిసిందే.

దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వెలువడింది. ది ప్యారడైజ్ విడుదలైన అనంతరం చిరంజీవితో సినిమా ప్రారంభించే ఆలోచనలో శ్రీకాంత్ ఉన్నట్లు టాలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. తాజాగా ది ప్యారడైజ్ మరియు శ్రీకాంత్ తదుపరి చేయబోయే చిరంజీవి సినిమాకు సంబంధించి ఓ క్రేజీ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ప్రస్తుతం తెరకెక్కుతున్న ది ప్యారడైజ్ కథకు, తర్వాత చిరంజీవితో చేయబోయే సినిమా కథకు ఇంటర్ లింక్ ఉండే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

అంతేకాకుండా, ది ప్యారడైజ్ క్లైమాక్స్‌లోనే చిరంజీవి సినిమాకు సంబంధించిన లీడ్ కూడా ఉండొచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే ది ప్యారడైజ్ చిత్రానికి ప్రీక్వెల్‌ను కూడా శ్రీకాంత్ ఓదెల ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. నాని -- చిరంజీవి సినిమాల కథలకు ఇంటర్‌లింక్ ఉంటుందనే వార్తలు బయటకు రావడంతో ది ప్యారడైజ్ సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. అదే సమయంలో చిరంజీవి ప్రాజెక్ట్‌పై కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.

## రవితేజ 'ఇరుముడి'

## నుంచి బిగ్ అప్‌డేట్





మాస్ మహారాజా రవితేజ ప్రస్తుతం ఇరుముడి అనే చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రంలో ప్రియా భవాని శంకర్ హీరోయిన్‌గా కనిపించనుంది. తాజాగా ఈ సినిమా గ్లింప్స్‌కు సంబంధించిన అప్‌డేట్‌ను ఇస్తూ మూవీ బృందం ఓ ఆసక్తికరమైన పోస్టర్‌ను విడుదల చేసింది. "ది హార్ట్ ఆఫ్ ఇరుముడి" పేరుతో ఈ సినిమా గ్లింప్స్‌ను జూన్ 3, 2026న విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. తాజాగా విడుదలైన పోస్టర్‌లో ఓ వ్యక్తి, చిన్నారి కలిసి ఎత్తైన ప్రదేశంలో కూర్చున్న దృశ్యం కనిపిస్తోంది.

ఈ విజువల్ సినిమాకు ఎమోషనల్ టచ్ ఉండబోతుందనే సంకేతాలను ఇస్తోంది. పోస్టర్‌ను బట్టి చూస్తే ఇరుముడి సినిమాలో యాక్షన్‌తో పాటు భావోద్వేగాలకు కూడా పెద్దపీట వేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తుండగా, జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఇప్పటికే సినిమాపై మంచి బజ్ నెలకొనగా, జూన్ 3న విడుదల కానున్న గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటే మూవీపై మరింత హైప్ పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## స్పిరిట్ కోసం మైత్రి థియేటర్

## అలాంటి సీన్ ఉండనుందా?



రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న స్పిరిట్ చిత్రంలో హీరోగా నటిస్తున్నాడు. ఈ సినిమా ప్రారంభమైన తర్వాత విడుదలైన ఒక్క పోస్టర్‌తోనే సినిమాపై అంచనాలు తారస్థాయికి చేరుకున్నాయి. ఆ పోస్టర్ ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని కలిగించింది. ఈ చిత్రంలో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. తాజాగా ఈ సినిమా షూటింగ్ షెడ్యూల్‌కు సంబంధించిన ఆసక్తికరమైన అప్‌డేట్ బయటకు వచ్చింది. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం హైదరాబాద్‌లోని మైత్రి విమల్ థియేటర్‌లో ఈ సినిమా షూటింగ్ నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.

సాధారణంగా థియేటర్లలో షూటింగ్ అంటే మరో సినిమా ప్రదర్శన జరుగుతున్న సమయంలో హీరో, హీరోయిన్ మధ్య వచ్చే సన్నివేశాలు లేదా యాక్షన్ సీన్లు చిత్రీకరిస్తుంటారు. దీంతో స్పిరిట్ చిత్రంలో కూడా అలాంటి కీలక సన్నివేశం ఉండొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ చిత్రంలో ప్రభాస్‌కు జోడిగా త్రిప్తి దిమ్రి నటించనుండగా, వివేక్ ఒబెరాయ్, ప్రకాష్ రాజ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. టీ-సిరీస్ మరియు భద్రకాళి పిక్చర్స్ బ్యానర్లపై భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా, క్రిషన్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

మాస్

BCINEET
OTT DISTRIBUTION RELEASE

# సినీ చిత్ర
THERE'S SOMETHING HERE FOR EVERYONE
Daily సినిమా e-News Paper

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >

సంపుటి : 01 | సంచిక : 141 | బుధవారం | 03-06-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938


## ధృవ్ విక్రమ్ టాలీవుడ్ ఎంట్రీ

కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ తనయుడు ధృవ్ విక్రమ్ ‘ఆదిత్య వర్మ’ మూవీతో ఇండస్ట్రీకి వచ్చారు. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించినప్పటికీ పెద్దగా మెప్పించలేకపోయారు. ఇక గత ఏడాది ‘బైసన్’ సినిమా చేసిన ధృవ్‌కు నిరాశనే ఎదరైంది. అయినప్పటికీ వరుస అవకాశాలు అందుకుంటూ ఫుల్ బిజీ బిజీగా గడుపుతున్నారు. ప్రస్తుతం మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఓ సినిమా చేస్తున్నట్లు టాక్. తాజాగా, ధృవ్ మరో క్రేజీ ఆఫర్‌ను దక్కించుకున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించి అందరికీ సర్‌ప్రైజ్ ఇచ్చారు. దీంతో సందీప్ కిషన్ హీరోగా వస్తున్న ‘సిగ్మా’ చిత్రంలో ఆయన కీలక పాత్రలో కనిపించనున్నట్లు కన్ఫర్మ్ చేశారని నెటిజన్లు చర్చించుకుంటున్నారు. కానీ తన పాత్ర ఏంటనేది మాత్రం సస్పెన్స్‌లో ఉంచారు.

ఇక ఈ సినిమాతో ధృవ్ తెలుగు ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తుండటం విశేషం. ఈ చిత్రంతో విజయ్ తనయుడు జాసన్ సంజయ్ సినీ రంగంలోకి దర్శకుడిగా అడుగుపెట్టబోతున్న సంగతి తెలిసిందే. హీరోగా వస్తాడనుకుంటే అందరికీ సర్‌ప్రైజ్ ఇస్తూ దర్శకత్వ బాధ్యతలు చేపట్టారు. ఇక ఇందులో సందీప్ కిషన్ సరసన ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. భారీ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ మూవీ తెలుగు, తమిళ భాషల్లో జూలై 31న థియేటర్స్‌లోకి రాబోతుంది. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక ఇందులో ఇద్దరు స్టార్ కిడ్స్ ధృవ్, జాసన్ భాగం కావడంతో అందరి దృష్టి ‘సిగ్మా’పై పడింది.




## ‘రౌడీ జనార్ధన’ నుంచి తప్పుకున్న విజయ్ సేతుపతి



టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ, రవికిరణ్ కోలా కాంబోలో రాబోతున్న లేటెస్ట్ మూవీ ‘రౌడీ జనార్ధన’పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తుండగా..ఈ సినిమాలో పవర్‌ఫుల్ విలన్ పాత్ర కోసం మేకర్స్ మొదట కోలీవుడ్ వర్సటైల్ యాక్టర్ విజయ్ సేతుపతిని సంప్రదించారట. అయితే కొన్ని కారణాల వల్ల విజయ్ సేతుపతి ఈ ఆఫర్‌ను సున్నితంగా తిరస్కరించినట్లు వార్తలు వస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం.. పవర్‌ఫుల్ విలన్ క్యారెక్టర్‌కు పర్‌ఫెక్ట్‌గా సూట్ అయ్యే మరో నటుడి కోసం వెతికిన చిత్రబృందం.. చివరికి సీనియర్ హీరో రాజశేఖర్‌ను ఎంపిక చేసినట్లు వార్తలు వస్తున్నాయి. రాజశేఖర్ ఈ ప్రాజెక్ట్‌లోకి రావడం దాదాపు ఖాయమైందని, త్వరలోనే మేకర్స్ నుండి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.


## గోపీచంద్ 34 షూటింగ్ షురూ..!

టాలీవుడ్ యాక్టర్ గోపీచంద్ ప్రస్తుతం ‘భరత వర్ష : సాగా ఆఫ్ శూల’ సినిమాలో నటిస్తున్నాడని తెలిసిందే. సంకల్ప్ రెడ్డి డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. కాగా ఈ మూవీ సెట్స్‌పై ఉండగానే గోపీచంద్ 34గా రాబోతున్న మరో సినిమాను కూడా లాంచ్ చేశాడు. పాపులర్ స్టంట్ మాస్టర్ వీ వెంకట్ ఈ సినిమాతో డెరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తుండటంతో మూవీ లవర్స్‌లో సినిమాపై ఆసక్తి నెలకొంది.




మేలో లాంచ్ అయిన ఈ సినిమా షూటింగ్ ఫైనల్‌గా నేడు షురూ అయింది. ఈ చిత్రంలో అనార్కలి నాజర్ ఈ చిత్రంలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. 70 ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్యామ్ సీఎస్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఈ చిత్రానికి సంబంధించిన నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలో క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్. ‘యాత్ర’, ‘ఆనందో బ్రహ్మ’ వంటి విజయవంతమైన చిత్రాలను నిర్మించిన 70mm ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి

రీసెంట్‌గా విడుదలైన అనౌన్స్‌మెంట్ పోస్టర్ ప్రేక్షకుల్లో అంచనాలను పెంచేస్తుంది. మండుతున్న ఆకాశం, ఒక కొండపై గంభీరంగా నిలబడిన బ్లాక్ పాంథర్ విజువల్స్ చూస్తుంటే, ఇంటెన్స్ మైథికల్ యాక్షన్ డ్రామాగా సినిమా ఉండబోతుందని స్పష్టమవుతోంది. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా, రామకృష్ణ-మౌనిక ప్రొడక్షన్ డిజైనర్లుగా వ్యవహరిస్తున్నారు.



## లెనిన్ కోసం అఖిల్ ప్రత్యేక ప్లాన్

ప్రస్తుత కాలంలో సినిమాను ఎంత బాగా తీశామనే దానికంటే ఎంత బాగా ప్రమోట్ చేశామనే విషయమే కీలకంగా మారింది. దీంతో మేకర్స్ సినిమాల నిర్మాణంపై ఎంత శ్రద్ధ చూపుతున్నారో, అంతకుమించిన స్థాయిలో వాటి ప్రమోషన్లపైనా దృష్టి పెడుతున్నారు. ఇక అక్కినేని అఖిల్ ప్రస్తుతం ‘లెనిన్’ అనే చిత్రంలో హీరోగా నటిస్తున్న విషయం తెలిసిందే. భాగ్యశ్రీ బోర్సే ఇందులో హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ సినిమాను జూన్ 26న విడుదల చేయనున్నారు. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్లను భారీ స్థాయిలో ప్లాన్ చేస్తోంది. ఈ క్రమంలో అఖిల్ కూడా ప్రత్యేకంగా ప్రమోషన్ల కోసం కసరత్తులు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది.

త్వరలోనే వరుస ఇంటర్వ్యూలు, ఈవెంట్లతో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. ఆయనతో పాటు చిత్ర బృందం కూడా ప్రమోషన్లలో యాక్టివ్‌గా పాల్గొననుంది. ఏదేమైనా ఈ సినిమాతో అఖిల్ భారీ విజయాన్ని అందుకుంటాడని అక్కినేని అభిమానులు గట్టి నమ్మకంతో ఉన్నారు. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, మనం ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, అక్కినేని నాగార్జున సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఎస్. ఎస్. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

### అంచనాలు లేకుండా వచ్చి

## అదరగొట్టిన యాక్షన్ కింగ్ అర్జున్ ‘బ్లాస్ట్’

యాక్షన్ కింగ్ అర్జున్, ప్రీతి ముకుందన్ ప్రధాన పాత్రల్లో నటించిన లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘బ్లాస్ట్’. రిలీజ్ కు ముందు అసలు ఎలాంటి అంచనాలు లేని ఈ సినిమా రిలీజ్ తర్వాత మాత్ టాక్ తో థియేటర్లలో దూసుకుపోతోంది. అద్భుతమైన ఫ్యామిలీ ఎమోషన్స్, అదిరిపోయే మార్షల్ ఆర్ట్స్ యాక్షన్ సీక్వెన్స్‌లతో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. విడుదలై కేవలం నాలుగు రోజులు మాత్రమే అవుతున్నా వరల్డ్‌వైడ్‌గా ఈ సినిమా ఏకంగా రూ. 21.58 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టి ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరిచింది.

గడచిన ఆదివారం నాడు ఈ చిత్రం ఇండియాలో ఊహించని రేంజ్‌లో వసూళ్లు రాబట్టింది. శనివారంతో పోలిస్తే ఆదివారం ఏకంగా 32% జంప్‌తో దేశవ్యాప్తంగా రూ. 6 కోట్ల నెట్ కలెక్షన్లను సొంతం చేసుకుంది. తమిళనాడులో ఈ సినిమా హవా మాములుగా లేదు. వీకెండ్స్ థియేటర్లు హౌస్‌ఫుల్ బోర్డులతో దర్శనమిస్తున్నాయి. ఇక ఓవర్సీస్ మార్కెట్‌లోనూ బ్లాస్ట్ ఊహించని విదంగా సూపర్ హిట్ టాక్ తో రూ. 5.55 కోట్ల మార్కును అందుకుంది. ఇక తెలుగు రాష్ట్రాల్లోనూ ‘బ్లాస్ట్’ బాక్సాఫీస్ వద్ద గట్టి శబ్దమే చేస్తోంది. ఇప్పటివరకు తెలుగు వెర్షన్ ద్వారా ఈ సినిమా రూ. 3.09 కోట్లు వసూలు చేసి సరికొత్త సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ సినిమాలోని అర్జున్, ప్రీతి ముకుందన్ కాంబినేషన్‌లో వచ్చే యాక్షన్ ఎపిసోడ్స్, కరాటే నేపథ్యంలో సాగే ఫ్యామిలీ డ్రామాకు ఫ్యామిలీ ఆడియన్స్ ను థియేటర్ కు రప్పిస్తోంది. లాంగ్ రన్ లో మంచి వసూళ్లు వచ్చే ఛాన్స్ ఉంది కానీ పెద్ది రాకతో థియేటర్స్ నుండి వెళ్ళిపోనుంది బ్లాస్ట్. కానీ అంచనాలు లేకుండా వచ్చి అదరగొట్టి బయ్యర్స్ కు మంచి లాభలు తెచ్చిపెట్టింది.



# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper

సంపుటి : 01 | సంచిక : 141 | బుధవారం | 03-06-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938



BCINEET OTT DISTRIBUTION RELEASE

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >


## పుష్ప 3'పై క్రేజీ అప్‌డేట్




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్ కాంబినేషన్‌లో వచ్చిన 'పుష్ప' ఫ్రాంచైజీ భారతీయ సినీ పరిశ్రమలో సరికొత్త రికార్డులు సృష్టించింది. మొదటి భాగం ఘనవిజయం సాధించగా, రెండో భాగం 'పుష్ప 2' ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లు సాధించి సంచలనం సృష్టించింది. ఈ సినిమా విడుదలై నెలలు గడుస్తున్నా ప్రేక్షకుల్లో క్రేజ్ మాత్రం ఏమాత్రం తగ్గలేదు. ఇటీవల జపాన్‌లో కూడా ఈ చిత్రాన్ని విడుదల చేయడంతో అక్కడి ప్రేక్షకుల నుంచి సానుకూల స్పందన లభిస్తోంది. దీంతో ఇప్పుడు అందరి దృష్టి 'పుష్ప 3'పై పడింది.

మూడో భాగం ఎప్పుడు ప్రారంభమవుతుంది? కథ ఎలా ఉండబోతోంది? కొత్త పాత్రలు ఏమైనా చేరతాయా? అనే చర్చలు సోషల్ మీడియాలో జోరుగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో 'పుష్ప 2'లో కీలక పాత్ర పోషించిన సీనియర్ నటుడు జగపతి బాబు చేసిన వ్యాఖ్యలు అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచాయి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన జగపతి బాబు, 'పుష్ప 3'పై ఆసక్తికర విషయాలు వెల్లడించారు. చాలా మంది ఊహిస్తున్న దానికంటే త్వరగానే మూడో భాగం పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అలాగే దర్శకుడు సుకుమార్ తన పాత్రకు మూడో భాగంలో మరింత ప్రాధాన్యం ఉంటుందని చెప్పినట్లు వెల్లడించారు. దీంతో 'పుష్ప 3'లో జగపతి బాబు పాత్ర కథను మలుపుతిప్పే స్థాయిలో ఉండొచ్చనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

ఇక మరోవైపు 'పుష్ప 3'లో బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ కనిపించనున్నారనే వార్తలు కూడా సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ఫ్రాంచైజీని మరింత పెద్ద స్థాయికి తీసుకెళ్లాలనే ఆలోచనలో నిర్మాతలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అందులో భాగంగా ఒక ప్రత్యేక మాస్ క్యామియో పాత్ర కోసం సల్మాన్ ఖాన్‌తో సంప్రదింపులు జరుపుతున్నారనే టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.అయితే 'పుష్ప 3' విడుదలకు ఇంకా సమయం పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం అల్లు అర్జున్ దర్శకుడు అట్లీతో భారీ బడ్జెట్ చిత్రంలో నటిస్తున్నారు. ఆ తర్వాత లోకేష్ కనగరాజ్, త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వాల్లో కూడా సినిమాలు చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్టులు పూర్తయిన తర్వాతే ఆయన పూర్తిస్థాయిలో 'పుష్ప 3'పై దృష్టి పెట్టే అవకాశం ఉంది. ఇప్పటికే ఫహద్ ఫాజిల్ పోషించిన భన్వర్ సింగ్ షెకావత్ పాత్ర, జగపతి బాబు పాత్ర చుట్టూ ఎన్నో ప్రశ్నలు మిగిలిపోయాయి. మూడో భాగంలో వీటి చుట్టూనే ప్రధాన కథ నడిచే అవకాశముందని అభిమానులు భావిస్తున్నారు.

## అందరినీ శాసించే అచ్చియ్యమ్మ!

రామ్‌చరణ్ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది'లో అచ్చియ్యమ్మ పాత్రలో జాన్వీకపూర్ కనిపించనున్న విషయం తెలిసిందే. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ దేశవ్యాప్తంగా ప్రమోషన్ ఈవెంట్స్‌తో బిజీగా ఉంది. జాతీయ మీడియాకు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో జాన్వీకపూర్ 'పెద్ది'లో తన పాత్ర తాలూకు ఆసక్తికరమైన విషయాల్ని వెల్లడించింది. అందరినీ శాసిస్తూ కాస్త పొగరుతో కూడిన పాత్ర ఇదని, ఎంతో ఇష్టపడి అచ్చియ్యమ్మ పాత్రను చేశానని ఆనందం వ్యక్తం చేసింది. 'సాధారణంగా పల్లెటూరు అమ్మాయిలు అమాయకంగా, బిడియంతో కనిపిస్తారు. కానీ అచ్చియమ్మ పాత్ర మాత్రం అందుకు భిన్నంగా ఉంటుంది. అందరి మీద ఆధిపత్యం చలాయిస్తూ హుషారైన అమ్మాయిగా ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా నా ఎంట్రీ సీన్ అదిరిపోతుంది. హీరోల ఇంట్రడక్షన్ తరహాలో భారీ సెటప్‌తో డిజైన్ చేశారు' అని జాన్వీకపూర్ చెప్పింది.



## 'నా కలలను ముక్కలు చేశారు'



సినిమా విడుదలైన తర్వాత సోషల్ మీడియాలో జరిగే ట్రోలింగ్, నెగెటివ్ ప్రచారం ఒక దర్శకుడి కలలపై ఎంత తీవ్ర ప్రభావం చూపుతుందో దర్శకుడు విఘ్నేశ్ శివన్ తాజాగా వెల్లడించారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన 'ఎల్ఐకే' చిత్రం ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో, ఈ పరాజయంపై సోషల్ మీడియా వేదికగా భావోద్వేగంగా స్పందించారు.తన సినిమాపై ఉద్దేశపూర్వకంగా జరిగిన నెగెటివ్ ప్రచారం కారణంగా ఎంతో మంది ప్రేక్షకులు థియేటర్లలో సినిమాను చూడకుండా మిస్ అయ్యారని విఘ్నేశ్ శివన్ ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా విడుదలైన తర్వాత తనకు వచ్చిన అనేక సందేశాల్లో, నెగెటివ్ రివ్యూలు చూసి థియేటర్‌కు వెళ్లలేదు, ఇప్పుడు చూసిన తర్వాత మంచి సినిమా మిస్ అయ్యామని అనిపిస్తోంది అని పలువురు పేర్కొన్నారని చెప్పారు.

ఒక సినిమాను తెరకెక్కించడం వెనుక ఎన్నో సంవత్సరాల శ్రమ, వందల మంది కష్టాలు, నిర్మాతల పెట్టుబడులు, కళాకారుల అంకితభావం ఉంటాయని ఆయన గుర్తుచేశారు. అలాంటి సినిమాను కొన్ని గంటల్లోనే సోషల్ మీడియాలో జరిగే ట్రోలింగ్, ప్రతికూల ప్రచారం ప్రభావితం చేయడం బాధాకరమని అన్నారు. ముఖ్యంగా పెద్ద స్టార్ మద్దతు లేదా భారీ బ్యాకప్ లేని సినిమాలకు ఇలాంటి ప్రచారం మరింత నష్టం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. సినిమాకు ప్రారంభ రోజుల్లో ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించినప్పటికీ, ఆ తర్వాత పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయని విఘ్నేశ్ శివన్ పేర్కొన్నారు. ఆ మార్పు ఎందుకు వచ్చిందో ఇప్పటికీ అర్థం కావడం లేదని, ఆ నిరాశ నుంచి పూర్తిగా బయటపడలేకపోతున్నానని తెలిపారు. ఒక దర్శకుడిగా సినిమా కోసం చేసిన కష్టం గుర్తుకు వస్తే ఇంకా బాధ కలుగుతోందని చెప్పారు.

సినిమా పరిశ్రమలో ఎన్నో క్లాసిక్ చిత్రాలు విడుదల సమయంలో ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయినా, కాలక్రమంలో గొప్ప చిత్రాలుగా గుర్తింపు పొందిన సందర్భాలు ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. అదే ఆశతో తాను కూడా ముందుకు సాగుతున్నానని తెలిపారు. ప్రస్తుతం 'ఎల్ఐకే' చిత్రానికి దక్కాల్సిన ఆదరణ ఇంకా పూర్తిగా దక్కలేదని, భవిష్యత్తులో ప్రేక్షకులు ఈ సినిమాను మరో కోణంలో చూసి ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.విఘ్నేశ్ శివన్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. సోషల్ మీడియా ప్రభావం రోజురోజుకూ పెరుగుతున్న ఈ సమయంలో, ఒక సినిమా విజయాపజయాలపై ఆన్‌లైన్ ప్రచారం ఎంత ప్రభావం చూపుతుందనే అంశంపై మరోసారి చర్చ మొదలైంది. దర్శకుడి భావోద్వేగ పోస్ట్‌కు పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు మద్దతు తెలుపుతున్నారు.

## సింగ్ గీతంలో మాటలన్నీ పాటలే!

'ఈ కథ ఆలోచన సింగీతంగారికి చాలా ఏళ్ల క్రితమే వచ్చిందట. ఇలాంటి జానర్ ఇప్పటివరకూ రాలేదు. ఇందులో ప్రతి మాట మ్యూజికల్‌గా ఉంటుంది. సంభాషణలు కూడా పాటల్లా సాగుతాయి. కుబేరపురం అనే ఫిక్షనల్ గ్రామంలో జరిగే కథ ఇది. ఆ ఊరిలో ఏం జరిగింది? అందరూ ఎందుకు పాటల రూపంలో మాట్లాడుకుంటున్నారు? అనేది ఇందులో ఆసక్తికరమైన అంశం. సింగీతం స్వయంగా పర్యవేక్షించారు. అలాగే నాగ్ అశ్విన్‌లోని సెన్సిబిలిటీ కూడా ఈ సినిమాలో కనిపిస్తుంది' అంటున్నది కథానాయిక శాలిని కొండెపుడి. దిగ్గజ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో వైజయంతీమూవీస్, స్వప్న సినిమా పతాకాలపై నాగ్ అశ్విన్ నిర్మించిన విభిన్న కథాచిత్రం 'సింగ్ గీతం'. అయాన్, అహల్యా బమ్రూ, శాలినీ కొండెపుడి ముఖ్య పాత్రధారులు.

ఈ నెల 11న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా కథానాయికల్లో ఒకరైన శాలిని కొండెపుడి సోమవారం హైదరాబాద్‌లో విలేకరులతో మాట్లాడింది. 'ఇంతకుముందు జయమ్మ పంచాయితీ, శుభం, మై డియర్ దొంగ చిత్రాలు చేశాను. ఈ సినిమాలో నాది నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్ర. అనుకున్నది సాధించాలనుకునే మనస్తత్వం ఉన్న మనిషిని. నమ్మిందే నిజమని భావించే పాత్ర నాది. చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది' అని తెలిపింది శాలిని. ఇంకా చెబుతూ 'ఈ సినిమాలో నటించాలంటే అందరికీ కొంచెం శృతిలో పాటడం తెలిసుండాలి. అందుకే వర్క్‌షాప్స్ చేశాం. దేవిశ్రీప్రసాద్ అద్భుతమైన సంగీతం అందించారు. మాటలను పాటలుగా ఆయన మార్చిన తీరు అభినందనీయం' అని పేర్కొన్నది శాలినీ కొండెపుడి.

